# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి

మంగళవారం 4 జూలై 2023
TUESDAY, JULY 4, 2023

MULUGU
JAYASHANKAR BHUPALPALLY

పేజీలు : 12
PAGES









పోడు పట్టా అందిస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్, పక్కన కలెక్టర్ కృష్ణఆదిత్య, మాజీ ఎంపీ సీతారాంనాయక్, జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి, రెడ్‌కో చైర్మన్ సతీశ్‌రెడ్డి

# పోడు పట్టాలతో గిరిజనుల్లో వెలుగులు

- 75 ఏండ్లలో 3 లక్షల ఎకరాలకు ఇస్తే.. తొమ్మిదేండ్లలో 4.60 లక్షల ఎకరాలకు బీఆర్ఎస్ పట్టాలిచ్చింది
- భూములను సాగుకు అనుకూలంగా మార్చేందుకు తోడ్పాటు
- అమలు కాని చట్టాలు తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం
- ఆ పార్టీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయలేని పథకాలు ఇక్కడ ఎలా సాధ్యం
- చిత్తశుద్ధి ఉంటే కేంద్రం గిరిజన వర్సిటీ ఏర్పాటు చేయాలి
- కేంద్రం విధానాలతోనే పట్టాల పంపిణీ ఆలస్యం
- రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్
- మేడారంలో లబ్ధిదారులకు పోడు హక్కు పత్రాల పంపిణీ

## చిత్తశుద్ధితో పంపిణీ చేస్తున్న సీఎం కేసీఆర్

ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న గిరిజనులకు సీఎం కేసీఆర్ పోడు పట్టాలు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా మేడారంలో కలెక్టర్ కృష్ణ ఆదిత్య, మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్, రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి, ఐటీడీఏ పీవో అంకిత్‌తో కలిసి 847మంది పోడు సాగుదారులకు అటవీ హక్కు పత్రాలు, నిషేధిత సంస్థల్లో పనిచేస్తూ లొంగిపోయిన కుటుంబాలకు ఇళ్ల స్థలాలను ఆమె పంపిణీ చేశారు. అనంతరం సభలో మంత్రి సత్యవతి మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున చేపట్టిన పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చూస్తుంటే మేడారం మహా జాతరను తలపిస్తున్నదన్నారు. అర్హులైన ప్రతి సాగుదారుకు హక్కు పత్రం అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. హక్కుపత్రాలు ఇవ్వడమే కాకుండా సాగుకు అనుకూలంగా మార్చేందుకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. కేంద్రం విధానాల వల్లే పట్టాల పంపిణీ ఆలస్యమైందని చెప్పారు.

*- ములుగు, జూలై 3 (నమస్తే తెలంగాణ)/ తాడ్వాయి*

8లో

# అడవికి పూర్వవైభవం

*స్వరాష్ట్రంలో భూపాలపల్లి జిల్లాలో పెరిగిన పచ్చదనం*



రాతి కట్టడంతో నిర్మించిన డ్యాంలో నిల్వ ఉన్న నీరు

- 'తెలంగాణకు హరితహారం'తో అనూహ్య ఫలితం
- మూడు దశాబ్దాల తర్వాత మళ్లీ పెద్ద పులుల జాడ
- తొమ్మిదేళ్లలో గణనీయంగా వనాల వృద్ధి
- జిల్లా భౌగోళిక విస్తీర్ణం 2,29,300 హెక్టార్లు
- అటవీ విస్తీర్ణం 1,69,332.05 హెక్టార్లు
- అటవీ శాఖ ఆధ్వర్యంలో నాటిన మొక్కలు 37,64,200
- హరితహారం నిర్వహణకు రూ.12కోట్ల వ్యయం

- మధ్య పేజీలో

సమైక్యపాలనలో నిరాదరణకు గురైన అడవులకు స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ తలపెట్టిన 'తెలంగాణకు హరితహారం'తో పూర్వవైభవం వచ్చింది. నాడు మొక్కలు నాటడమంటే మొక్కుబడి వ్యవహారం అనే పరిస్థితి నుంచి నేడు మెగా ప్లాంటేషన్లతో ఓ అడవినే సృష్టించేంతలా అనూహ్య మార్పులు వచ్చాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో హరితహారంలో భాగంగా అటవీ శాఖ 8వేల ఎకరాల్లో ప్లాంటేషన్లు పూర్తి చేసి 37లక్షల మొక్కలు నాటింది. ఇందుకోసం రూ.12కోట్లు వెచ్చించడంతో పాటు ఏఎన్ఆర్(అసిస్టెట్ నేచురల్ రీజనరేషన్) కింద 23,729 ఎకరాల్లో అడవులను పునరుద్ధరించింది. వీటితో పాటు నీటి వనరులను ఏర్పాటుచేయడంతో జిల్లాలో అడవుల వృద్ధి, పచ్చదనం గణనీయంగా పెరిగింది. ఇలా తొమ్మిదేళ్ల కృషికి ఫలితంగా వన్యప్రాణులు సంఖ్య పెరుగడంతో పాటు మూడు దశాబ్దాల నాడు కనుమరుగైన పెద్దపులులు మళ్లీ అడవి బాట పట్టి మనుగడ సాగిస్తుండడం విశేషం.

*- జయశంకర్ భూపాలపల్లి, జూలై 3 (నమస్తే తెలంగాణ)*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పచ్చదనం సంతరించుకున్న అడవులు

## మహాజాతరను వైభవంగా నిర్వహించాలి

- భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూడాలి
- శాశ్వత నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలి
- తుది దశకు కమ్యూనిటీ షెడ్ల నిర్మాణాలు
- మంత్రి సత్యవతి రాథోడ్
- రూ.1.4 కోట్లతో నిర్మించిన రెవెన్యూ గెస్ట్‌హౌస్ ప్రారంభం
- 21 శాఖల అధికారులతో సమీక్ష



IV


